నమస్తే తెలంగాణ

# సిరులఖిల్లాగా సిరిసిల్ల

- మంత్రి కేటీఆర్ చొరవతో వస్త్ర పరిశ్రమకు మహర్దశ
- కార్మికులను యజమానులుగా చూడాలన్న లక్ష్యంతో అప్పారెల్ పార్కును ఏర్పాటు చేస్తున్నాం
- త్వరలోనే లా కళాశాల ఏర్పాటు చేస్తం
- అభివృద్ధిని చూసి రామన్నకు భారీ మెజార్టీ అందించాలి
- సిరిసిల్ల పట్టణ బూత్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్



బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

సిరిసిల్ల /సిరిసిల్ల టౌన్, నవంబర్20: మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ, పట్టణానికి మహర్దశ వచ్చిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్‌పల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల పట్టణ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో చెప్పే కల్లబొల్లి మాటలను తిప్పికొట్టాలన్నారు. తెలంగాణ వస్తే అంధకారం అవుతుందని నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అన్నారని.. కేసీఆర్ నాయకత్వంలో 24గంటల విద్యుత్ అందిస్తున్నామని వివరించాలన్నారు. తెలంగాణను కాంగ్రెస్ ఇవ్వలేదని, గులాబీ జెండా దండుగా కదిలి రాష్ట్రాన్ని సాధించుకున్నదన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తే సీఎం కావడంతో రైతుల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగలా చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్‌చాలంటూ.. వ్యవసాయంపై కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. 10హెచ్‌పీ మోటర్లు వ్యవసాయానికి వినియోగిస్తారా అంటూ ఎద్దేవాచేశారు. సీఎం కేసీఆర్ అపర భగీరథ ప్రయత్నంతో గోదావరి జలాలను సిరిసిల్లకు ఎదురెక్కించి తంగళ్లపల్లి-సిరిసిల్ల వంతెన కింద శాశ్వత జలకళను తెచ్చారన్నారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచ శివారులో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆక్వాహబ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో సిరిసిల్ల డివిజన్ కేంద్రం, జిల్లాగా మారిందని, ప్రజలకు పాలన చేరువైందన్నారు. ఈ క్రమంలోనే విశాలమైన ప్రాంగణంలో కలెక్టరేట్ భవనాన్ని, జిల్లా పోలీసు కార్యాలయాలు నిర్మించి అందుబాటులోకి తెచ్చారన్నారు. ఒకప్పుడు వరంగల్, హైదరాబాద్ వంటి మహా నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఇంజినీరింగ్, మెడికల్ విద్య నేడు సిరిసిల్లలో ఏర్పాటు చేసి మన పిల్లలకు ఉన్నత విద్య అవకాశాలను అందిస్తున్నారన్నారు. అలాగే నర్సింగ్ కళాశాల, వ్యవసాయ, వ్యవసాయ పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాల, గంభీరావుపేటలో కేజీ టూ పీజీ విద్యాలయాల సముదాయం ఏర్పాటు కావడంతో సిరిసిల్ల ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందన్నారు. సిరిసిల్ల-కరీంనగర్-కామారెడ్డి రహదారులను విస్తరించి సెంటర్ లైటింగ్‌ను ఏర్పాటు చేసి, ఈ ప్రాంతానికే వన్నె తెచ్చారని కొనియాడారు. నాడు ఎట్లుండే సిరిసిల్ల.. నేడు ఎట్లయ్యిందో.. మన కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. గత పాలకుల హయాంలో వస్త్ర పరిశ్రమకు సరైన విద్యుత్ లేక దుర్భరమైన పరిస్థితి ఉండేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న నిరంతర విద్యుత్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో వెలుగులు నింపిందని చెప్పారు. తెలంగాణకే తలమానికంగా మంత్రి కేటీఆర్ సిరిసిల్లను తీర్చిదిద్దారని కొనియాడారు. నేతన్న కార్మికులకు బతుకమ్మ చీరెలతో ఉపాధి కల్పిస్తున్నారన్నారు. నాడు ఉరిసిల్లగా ఉన్న సిరిసిల్ల నేడు సిరులఖిల్లాగా వర్ధిల్లుతోంది.. కార్మికులను యజమానులుగా చూడాలన్న లక్ష్యంతో వర్క్ టూ ఓనర్ పథకంలో భాగంగా రెండో బైపా స్ రోడ్డులో అప్పారెల్ పార్కును ఏర్పాటు చేస్తున్నాం.. త్వరలోనే సిరిసిల్లలో లా కళాశాల ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారు. తెలుపు రేషన్ కార్డుదారులకు కేసీఆర్ బీమా పథకం ఎంతో దోహదం చేస్తున్నదని తెలిపారు. బుల్లెట్ కంటే ఓటు విలువైందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సీనియర్ నేత బొల్లి రామ్మోహన్, మున్సిపల్ కౌన్సిలర్లు, బూత్ స్థాయి కమిటీల ఇన్‌చార్జిలు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణభవన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బూత్ కమిటీ సభ్యులు

# కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

- అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి
- కాంగ్రెస్‌కే ఓటేస్తే.. రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరే
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- కొదురుపాక, నీలోజిపల్లి, వరదవెల్లిలో ఎన్నికల ప్రచారం



కొదురుపాక సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

బోయినపల్లి, నవంబర్ 20: 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి.. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష.. తొమ్మిదిన్నర ఏండ్లలో జరిగిన ప్రగతిని చూసి మరోసారి ఆశీర్వదించండి.. కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్ర పరిస్థితి కుక్కలు చింపిన విస్తరే అవుతుంది'.. అని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డితో కలిసి సోమవారం ఆయన కొదురుపాక, నీలోజిపల్లి, వరదవెల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళహారతులతో స్వాగతం పలికారు. నిలోజిపల్లి గ్రామంలో కాంగ్రె స్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సుంకె ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అన్ని రకాలుగా విధ్వంసం, దగాచేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్ర పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కల్యాణలక్ష్మి, 24గంటల కరెం టు, రైతుబంధు, రైతుబీమా, పింఛన్లు ఎందుకు ఇవ్వడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, అభివృద్ధి, సంక్షే మ పథకాలను చూసి నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలని కోరారు. స్థానిక బిడ్డనైన తనను మరోసారి ఆశీర్వదించాలని ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నానని తెలిపారు. గతంలో స్థానికేతరులు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని, ఎన్నికల ముందు వచ్చి.. తర్వాత వెళ్లిపోయే వారికి ఈ ప్రాంతం మీద మమకారం ఉండదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కత్తెరపాక ఉమా కొండయ్య, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, వైస్‌ఎంపీపీ కొనికటి నాగయ్య, జిల్లా నాయకులు అనుముల భాస్కర్, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అజ్జు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ పాల్గొన్నారు.



రత్నంపేటలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

# రామన్ననే గెలిపించుకుందాం

- మరింత అభివృద్ధి చేసుకుందాం
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, నవంబర్ 20: 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొమ్మిదిన్నర ఏండ్లలో జరిగిన అభివృద్ధి చూడండి. మరోసారి ప్రగతి ప్రదాత సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ ఆశీర్వద్దాం. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం'.. అని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ, ఈ నెల 30న ఓటేసే ముందు గతంలో మన ప్రాంతాలు ఎలా ఉన్నాయి.. తాగు, సాగు నీరు, కరంటు, రోడ్లు, సంక్షేమ పథకాలు, మన స్థితి గతులను ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, వైస్‌ఎంపీపీ దోసల లత, ఉపసర్పంచ్ సింగారపు నాగరాజుగౌడ్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, గంద్యాడపు రాజు, పెద్దవేని వెంకటియాదవ్, గోగు లింగంయాదవ్, లక్కిరెడ్డి లతారెడ్డి, శ్రీమతి, నిరంజని, వహీద్, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మహబూబ్‌అలీ, పిట్ల బాబు, మీను, సిరిపురం అంజయ్య, శ్రీనివాస్‌గౌడ్, వెంకటస్వామి గౌడ్, ఇబాదుల్లాఖాన్, అభిలాష్ పాల్గొన్నారు.



మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

# నేను మీ సేవకుడిని

- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- మేడిపల్లి, భీమారం మండలాల్లో ప్రచారం

మేడిపల్లి, నవంబర్ 20: ' నేను మీ సేవకుడిని. సీఎం కేసీఆర్ ఆశీర్వాదం తో మీ ముందుకు వచ్చా. ఆశీర్వదించండి. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి చేస్తా. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ కోసం పనిచేస్తానని' వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రజలకు పిలుపునిచ్చారు. భీమారం మండలం మన్నెగూడెం, మేడిపల్లి మండలం దమ్మన్నపేట, కల్వకోట, మాచాపూర్ గ్రామాల్లో సోమవారం రోడ్ షో, ఎన్నికల ప్రచారం చేపట్టగా, మహిళలు బోనాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారావు మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంత అభివృద్ధిని విస్మరించడంతో ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యారన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తొమ్మిదిన్నరేండ్లలో ఏ విధంగా అభివృద్ధి చెందిందో.. ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, రైతు బంధు, నాణ్యమైన కరెంట్‌తోపాటు రైతు బీమా పథకం ద్వారా రూ.5 లక్షలు అందజేసి రైతు కుటుంబానికి భరోసా కల్పించారని పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన వారందరికీ పెన్షన్‌లు అందాలనే ఉద్దేశ్యంతో తెలుపు కార్డు ఉన్న యజమానికి సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3వేల జీవన భృతి ఇస్తామని, కేసీఆర్ బీమా ద్వారా రూ.5 లక్షలు అందించనున్నారని తెలిపారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు సాయం చేసేందుకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలోని బీడు భూములు సస్యశ్యామలం చేశారన్నారు. అందరి గురించి ఆలోచన చేసే కేసీఆర్‌నుమూడోసారి ముఖ్యమంత్రి చేయాలని తెలిపారు. మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ మాట్లాడుతూ 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మన బతుకుల్లో మార్పు వచ్చిందా..? అని ప్రశ్నించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండు పంటలు పండించుకుంటూ సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. కొట్లాడి తెలంగాణ తెచ్చిన, ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మన్నెగూడెం గ్రామానికి చెందిన కల్లెడ శంకర్, కల్వకోటకు చెందిన 20 మంది యువకులు, వల్లంపల్లి గ్రామానికి చెందిన హిందు సేనా యూత్, వయోలైన్స్ యూత్, పెరుక సంఘం అధ్యక్షుడు, సభ్యులు 70 మంది బీఆర్ఎస్‌లో చేరారు.



మన్నెగూడెంలో మాట్లాడుతున్న వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ